మట్టి గణపతిని పూజిద్దాం


కామారెడ్డిలో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ దేవేందర్


సంఘమేశ్వర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలు


ఎల్లారెడ్డిలో జెడ్పీ బాలికల పాఠశాల విద్యార్థులు


ఎల్లారెడ్డిలో బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు

- పాఠశాలల్లో మట్టితో ప్రతిమలను తయారు చేసిన విద్యార్థులు
- ప్రజలకు ఎకో ఫ్రెండ్లీ వినాయక విగ్రహాల పంపిణీ

సాక్షి, నెట్‌వర్క్: మట్టి గణపయ్యను పూజించి.. పర్యావరణాన్ని పరిరక్షిద్దామని అధికారులు, విద్యార్థులు అన్నారు. సోమవారం వినాయక చవితి నేపథ్యంలో శనివారం పలు పాఠశాలల్లో విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలను తయారు చేశారు. ఆ విగ్రహాలను ఉచితంగా అందజేశారు. దోమకొండ మండలం సంఘమేశ్వర్ ప్రాథమిక పాఠశాల, ఎల్లారెడ్డిలోని బాలికల ఉన్నత, బ్రిలియంట్ పాఠశాలల్లో, మాచారెడ్డి మండలం కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మట్టితో విగ్రహాలను తయారు చేశారు. భిక్కనూరు చైతన్య నికేతన్ పాఠశాలలో ఉపాధ్యాయులు మట్టి ప్రతిమ రూపొందించారు. అలాగే కామారెడ్డిలో అటవీ శాఖ, సామిల్, టింబర్ డిపో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ దేవేందర్ మున్సిపల్ ఉద్యోగులకు, సిబ్బందికి మట్టి వినాయకులను పంపిణీ చేశారు.


కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో..


కామారెడ్డిలో అటవీశాఖ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

అభివృద్ధే ధ్యేయంగా ముందుకు..

- ఎమ్మెల్యే హన్మంత్‌సింధే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్ సింధే


డప్పు వాయిస్తున్న ఎమ్మెల్యే

బిచ్కుంద(జుక్కల్): సీఎం కేసీఆర్ సారథ్యంలో జుక్కల్ నియోజకవర్గంలో అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే హన్మంత్ సింధే అన్నారు. మండలంలోని హజ్గుల్‌లో నూతనంగా నిర్మించిన జీపీ భవనం, రెండు కమ్యూనిటీ హాళ్లు, హెల్త్ సెంటర్, పాఠశాల గదులు, ఫత్లాపూర్, మాన్యాపూర్‌లో కొత్త జీపీ భవనాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఫత్లాపూర్‌లో ఎమ్మెల్యేకు కార్యకర్తలు బ్యాండ్, డప్పులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే డప్పు కొడుతూ.. స్టెప్పులేశారు. అనంతరం మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. మూడు గ్రామాల్లో రూ.2.12 కోట్ల నిధులతో పనులు పూర్తి చేసి ప్రారంభించినట్లు చెప్పారు.

ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతా

బిచ్కుందను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే సింధే అన్నారు. డిగ్రీ కళాశాలలో కొత్తగా మంజూరైన పీజీ కోర్సులను ఆయన ప్రారంభించారు. బిచ్కుంద డిగ్రీ కాలేజీ న్యాక్ ఏ గ్రేడ్ సాధించిందని, అలాగే అటానమస్ గుర్తింపు పొందిందన్నారు. కళాశాలను మినీ యూనివర్సిటీగా మారుస్తామని హామీనిచ్చారు. పిట్లం, మద్నూర్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయబోతున్నట్లు పేర్కొన్నారు. విద్యారంగం అభివృద్ధికి ఎన్ని కోట్ల నిధులైనా తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ అశోక్ పటేల్, ఏఎంసీ చైర్మన్ నాగ్‌నాథ్ పటేల్, సొసైటీ చైర్మన్ బాలు, వైస్ చైర్మన్ యాదవరావు, సర్పంచులు అరుణ్ కుమార్, గంగారెడ్డి, మారోతి, ప్రిన్సిపాల్ చంద్రముఖర్జి, నాయకులు వెంటక్‌రావు, రాంచందర్, పాషా, జావెద్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

మండలంలోని పుల్కల్ మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకుడు పురుషోత్తం పటేల్ ఆధ్వర్యంలో 120 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే హన్మంత్ సింధే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీపీ అశోక్, వైస్ ఎంపీపీ రాజు పటేల్ పాల్గొన్నారు.

నూతన బస్సు ప్రారంభం


జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న విప్ గంప

కామారెడ్డి టౌన్: కామారెడ్డి ఆర్టీసీ డిపోలో నూతన ఆర్టీసీ బస్సును ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ శనివారం జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ బస్సు మాచారెడ్డి నుంచి పాల్వంచ మర్రి, ఫరీద్‌పేట, బీబీపేట, రామాయంపేట, చేగుంట, తూప్రాన్ మీదుగా జేబీఎస్ వరకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రయాణిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఇందిరా, మాచారెడ్డి జెడ్పీటీసీ రామ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహరెడ్డి, కామారెడ్డి ఎంపీపీ ఆంజనేయులు, రామారెడ్డి ఎంపీపీ దశరథ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్, వైస్ చైర్మన్ కుంబాల రవి, జూకంటి ప్రభాకర్ రెడ్డి, కన్నయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

బీబీపేటలో బస్సుకు స్వాగతం

బీబీపేట: మాచారెడ్డి నుంచి జేబీఎస్ వెళ్లే బస్సుకు బీబీపేటలో ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీపీ బాలమణి, ఉపసర్పంచ్ సాయినాథ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

రాజంపేట: మండలంలోని పొందుర్తి గ్రామానికి చెందిన పలువురు శనివారం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. బీజేపీ యూత్ నాయకుడు బిక్కి నర్సింలుతో పాటు గ్రామానికి చెందిన పదిమంది పార్టీలో చేరారు. గంప గోవర్ధన్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిక్కాజీ బలవంతరావు, సర్పంచ్ పని గంగ కిషన్, ఎంపీటీసీ బాలరాజ్ గౌడ్ పాల్గొన్నారు.

రూ.500కే సిలిండర్ ఇస్తాం


కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

ఎల్లారెడ్డి: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని పీసీసీ కార్యదర్శి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి అన్నారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సదాశివనగర్ మండలం ఉత్తునూర్, తాడ్వాయి మండలం బ్రహ్మాజీవాడికి చెందిన బీఆర్‌ఎస్, బీజేపీ కార్యకర్తలు పార్టీలో చేరారు. వారికి సుభాష్‌రెడ్డి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు రవీందర్‌రావు, రాములు, రమేష్, రాజు, మహిపాల్ తదితరులున్నారు.

నేడు మట్టి వినాయకుల పంపిణీ

బీబీపేట: బీబీపేటలో ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ అధ్వర్యంలో ఆదివారం మట్టి వినాయకుల ప్రతిమలు పంపిణీ చేయనున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పెరమాండ్ల ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 12వేల ప్రతిమలను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రెరా రాష్ట్ర చైర్మన్ సత్యానారాయణ, కలెక్టర్ జితేష్ వి పాటిల్, జబర్దస్త్ ఆర్టిస్టులు రానున్నట్లు తెలిపారు.

రైతాంగాన్ని ఆదుకోవడంలో విఫలం



దోమకొండ: రైతులను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మోతీరాంనాయక్, కో కన్వీనర్ నర్సయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో కిసాన్‌మోర్చా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు బడ్జెట్‌లో నిధులు ఇవ్వడం లేదన్నారు. భూమిలేని పేదలకు భూమి ఇవ్వాలని, రుణమాఫీ చేయాలని అన్నారు. జిల్లా కార్యదర్శి పిడుగు నర్సింలు, సుధాకర్, రవీందర్, బక్కయ్య, యాదయ్య, రాజయ్య పాల్గొన్నారు.

అమరుల చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి



మాట్లాడుతున్న పశ్య పద్మ

కామారెడ్డి టౌన్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన వీరుల జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ఫణిహారం రంగాచారికి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ కమ్యూనిస్టులు భూమి, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎల్ దశరథ్, పి బాలరాజ్, రాజమణి, శ్యామల, పుష్పలత, మల్లేష్, బత్తుల ఈశ్వర్ పాల్గొన్నారు.

ఆత్మకూర్ హైస్కూల్‌లో మాక్‌పోలింగ్



నాగిరెడ్డిపేట: మండలంలోని ఆత్మకూర్ హైస్కూల్‌లో శనివారం మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్‌వీఈఈపీ(సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్)లో భాగంగా పాఠశాలలో విద్యార్థులతోపాటు గ్రామంలో నూతనంగా ఓటు హక్కు పొందిన వారికి ఎన్నికల నిర్వాహణ తీరుపై అవగాహన కల్పించారు. సర్పంచ్ బాల్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం మేఘవర్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ తిరుమలలో మంత్రి పూజలు



బాన్సువాడ: బీర్కూర్ మండలంలోని తిమ్మాపూర్‌లో గల తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో శనివారం మంత్రి గంగుల కమలాకర్, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజల చేశారు. బీర్కూర్‌లో బీసీ గురుకుల పాఠశాలను ప్రారంభించేందుకు వచ్చిన మంత్రిని స్పీకర్ గుట్టకు తీసుకువెళ్లారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్, జెడ్పీ చైర్‌పర్సన్ ధఫేదర్ శోభ ఉన్నారు.

స్లాబ్ పనులు ప్రారంభం


సరంపల్లిలో వెంకటరమణారెడ్డిని సన్మానిస్తున్న మున్నూరు కాపులు

కామారెడ్డి రూరల్: కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని సరంపల్లిలో మున్నూరుకాపు సంఘ భవనం సీసీ స్లాబ్ పనులను శనివారం బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

భిక్కనూరు: భిక్కనూరులో బల్యాల రాఘవేంద్ర మున్నురుకాపు సంఘం సభ్యులు శనివారం బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకటరణరెడ్డిని సన్మానించారు. బీజేపీ మండలాధ్యక్షుడు రమేశ్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు నర్సింలు, ఉప్పరి రమేశ్, బల్యాల నర్సింలు, శ్యామ్, సిద్దరాములు, రమేశ్, బాల్‌రాజు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



లింగంపేట/నస్రుల్లాబాద్/బిచ్కుంద/ఎల్లారెడ్డి రూరల్: తమ డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీ టీచర్లు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. సమ్మెలో భాగంగా శనివారం అంగన్‌వాడీ టీచర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను ముట్టడించారు. ఎమ్మెల్యేలకు, క్యాంపు కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. అంగన్‌వాడీల సమ్మెకు పలువురు మద్దతు తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



బీబీపేట: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, స్వయం కృషితో ముందుకు వెళ్లాలని దానికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్ అన్నారు. శనివారం బీబీపేటలోని మండల పరస్పర సహాయ సహకార పొదుపు పరపతి సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో వార్షిక మహాజన సభ నివేదిక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు తుమ్మ జ్యోతి, డీపీఎం సుధాకర్, సురేష్, ఏపీఎం బాలపోచయ్య, డీఎంజీ రాము, ఎంపీపీ బాలమణి పాల్గొన్నారు.

రైతు బీమా చెక్కు అందజేత



నిజాంసాగర్: మండలంలోని నర్సింగ్‌రావుపల్లికి చెందిన మంగళి పుష్పకు శనివారం తెలంగాణ భవన్‌లో రైతు బీమా చెక్కును బీఆర్‌ఎస్ నేతలు అందజేశారు. పుష్ప భర్త లింగయ్య నాలుగు నెలల కిందట మృతి చెందారు. వ్యవసాయశాఖ అధికారులు రైతు బీమా కోసం ప్రభుత్వానికి ప్రతిపాదించడంతో రూ.5 లక్షలు మంజూరు చేసింది. ఆ చెక్కును బాధితురాలికి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అందజేశారు. సర్పంచ్ సాయిలు ఉన్నారు.

ఆధ్యాత్మికం

■ వేంకటేశ్వర ఆలయంలో పూజలు

కామారెడ్డి రూరల్: కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగాపూర్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు రవికాంత్‌చారి ఆధ్వర్యంలో సుప్రభాత సేవా, విశేష అర్చనలు, కుంకుమ పూజలు చేశారు. సామూహిక హనుమాన్ చాలీసాపారాయణం, మహా హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి పూలమాలలకు బండారి నర్సారెడ్డి–ఇంద్రలు రూ.4 వేలు అందజేశారు. కొమిరెడ్డి పెద్ద నారాయణ, బండారి యాదవరెడ్డి, తేలు ఆంజనేయులు, బండారి నర్సారెడ్డి, బండారి రాంరెడ్డి, బండారి రాజిరెడ్డి, శేరోళ్ల నారాయణ, లింగారెడ్డి, నారాయణ, సోమశేఖర్ పాల్గొన్నారు.

■ శబరి మాత ఆశ్రమంలో..

తాడ్వాయి: తాడ్వాయిలోని శబరిమాత ఆశ్రమంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం ప్రాంగణంలోని వేంకటేశ్వర, దత్తాత్రేయా, మార్కండేయ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

■ సలాబత్‌పూర్ ఆలయంలో..



మద్నూర్: మండలంలోని సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొంది. చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయంలో సందడిగా మారింది. అర్చకులు విజయ్, అరవింద్ మహరాజ్‌లు ఆలయంలో పూజలు చేసి, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

■ బాలాజీ జెండాకు భక్తుల వీడ్కోలు



మద్నూర్: మండల కేంద్రంలో 11 రోజులుగా కొలువుదీరిన తిరుమల తిరుపతి శ్రీవారి బాలాజీ జెండాకు శనివారం భక్తులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో జెండాను ఊరేగించారు. ప్రతి సంవత్సరం బాలాజీ జెండా 11 రోజుల పాటు ఇక్కడ పూజలందుకొని అనంతరం కోడిచిరలో ఐదు రోజుల పాటు కొలువు దీరుతుందని జెండా బాలాజీ కమిటి సభ్యులు తెలిపారు. అనంతరం అక్కడి నుంచి తిరుమలకు జెండా వెళ్తుందన్నారు.

క్లుప్తంగా

ఆలయానికి రూ.2.25 లక్షల విరాళం



కామారెడ్డి రూరల్: కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి ప్రముఖ కార్వింగ్ కళాకారుడు, పొందుర్తికి చెందిన కమ్మరి దశరథం ఆచారీ రూ.2,25,000 విరాళం అందించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు సంగయ్య తెలిపారు. లచ్చపేట గ్రామానికి చెందిన డాక్టర్ సిరిగాధ దేవాచారి రూ.51,116 విరాళం అందించారన్నారు. కార్యక్రమంలో రమేష్‌చారీ, బాలయ్యచారి, భాస్కరాచారి, లక్ష్మీకాంతం చారి, రవీందర్ చారి, ఆంజనేయులుచారి, దత్తాచారి లక్ష్మీపతి చారి పాల్గొన్నారు.

జీపీ భవనానికి భూమిపూజ



గాంధారి: మండలంలోని పోతంగల్ కలాన్‌లో గ్రామ పంచాయతీ భవనానికి శనివారం ఎంపీపీ రాధాబలరామ్ నాయక్ భూమిపూజ చేశారు. పనులు నాణ్యతతో చేపట్టాలని ఆమె సూచించారు. సర్పంచ్ బాల్‌రాజుకు, ఎంపీటీసీ ఫరంగేస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన



గాంధారి: మండలంలోని ముదెల్లి శివారులో శనివారం వరి పంటను పరిశీలించినట్లు ఏవో నరేష్ తెలిపారు. ప్రస్తుతం పొట్ట దశలో వరికి కాండం తొలిచే పురుగు(తెల్లకంకి), పొట్టకుళ్లు తెగులు ఆశించే అవకాశం ఉందన్నారు. తెగుళ్ల నివారణకు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏఈవో దీక్షిత్, రైతులున్నారు.

గురుకుల విద్యాలయం కోసం స్థలం..

బాన్సువాడ రూరల్: మండలంలోని హన్మాజీపేట్–కోనాపూర్ గ్రామాల మధ్య నూతనంగా నిర్మించనున్న ఎస్టీ బాలికల గురుకుల విద్యాలయం భవనం కోసం ఎంపిక చేసిన స్థలాన్ని శనివారం డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పరిశీలించారు. బాన్సువాడ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దడానికి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికే ఎన్నో గురుకుల విద్యాలయాలు మంజూరు చేయించిన స్పీకర్ పోచారం విద్యాదాతగా చరిత్రలో నిలిచిపోతారన్నారు.

ఆత్మహత్యల నివారణపై అవగాహన

కామారెడ్డి రూరల్: ఆత్మహత్యల నివారణ యువత చేతుల్లోనే ఉందని మానసిక వైద్యుడు రమణ అన్నారు. శనివారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి ఉన్నత పాఠశాలలో ఆత్మహత్యల నివారణపై విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోవద్దన్నారు. హెచ్‌ఎం గంగకిషన్, సోషల్ వర్కర్ వంగరాహుల్‌కుమార్, ఉపాధ్యాయులు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



రామారెడ్డి: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామారెడ్డి వైద్యాధికారి సురేష్ సూచించారు. రామారెడ్డి, ఇసన్నపల్లి గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై శనివారం విద్యార్థులకు అవవగాహన కల్పించారు. ఇసన్నపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. డాక్టర్ చైతన్య, శ్రీహరి, శ్రీధర్ పాల్గొన్నారు.

మండల సమాఖ్య కార్యవర్గం



సదాశివనగర్: మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఐకేపీ ఆధ్వర్యంలో మండల సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా శోభ(మర్కల్), ఉపాధ్యక్షురాలిగా ధనలక్ష్మి(పద్మాజీవాడి), నల్ల ఇందిర(సదాశివనగర్), సహాయ కార్యదర్శిగా వెంకట లక్ష్మి, కోశాధికారిగా బాలం బాయి ఎన్నికయ్యారు. ఏపీఎం రాజిరెడ్డి, సీసీలు ఆంజనేయులు, నరేందర్ రెడ్డి, లింగం, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

టర్పాలిన్ల పంపిణీ

రాజంపేట: రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కిచెన్ సెట్లు, టర్పాలిన్లు, బ్లాంకెట్లను శనివారం రాజంపేట, శివాయిపల్లి, పొందుర్తి, బసన్నపల్లి గ్రామాల్లో పేదలకు పంపిణీ చేశారు. రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, డివిజన్ చైర్మన్ రమేష్ రెడ్డి, హరినాథ్, ప్రసాద్, ఉమాపతి, నందప్ప తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుభద్రతపై అవగాహన ఉండాలి

తాడ్వాయి: రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై ఆంజనేయులు అన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. గణేశ్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలి

బీబీపేట: బీబీపేటలో సర్పంచ్ తేలు లక్ష్మి ఆధ్వర్యంలో శనివారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలోని టీఎస్‌ఎస్ఆర్ బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తగ్గట్టుగా ఉపాధ్యాయులు లేరని, టీచర్లను నియమించాలని కోరారు. గ్రామంలో రజకులు, ముస్లింల భూమి విషయంలో నెలకొన్న సమస్యను పరిష్కరించారు. గతంలో మాదిరిగానే ఎవరికి కేటాయించిన భూమిలో వారు ఉండాలని తీర్మానం చేశారు. ఉపసర్పంచ్ సాయినాథ్, కార్యదర్శి ఇంతియాజుద్దిన్, సత్యనారాయణ, కారోబార్ సిద్దరాంలు, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

నిజాంసాగర్: మండలంలోని బంజపల్లి, గున్కుల్ గ్రామ పంచాయతీల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేసినట్లు ఐసీడీఎస్ సూపర్ వైజర్ లక్ష్మి తెలిపారు. అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు సమ్మె చేస్తుండటంతో పంచాయతీల సహకారంతో పౌష్టికాహారం అందజేస్తున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శులు గంగారాం, రవిరాథోడ్, కారొబార్ సాయిలు, వీవోఏ లక్ష్మి ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

మాచారెడ్డి: మండల, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి మండలంలోని లచ్చాపేట ప్రాథమిక పాఠశాలలో శనివారం రెడ్ క్రాస్ సొసైటీ, ఉపసర్పంచ్ వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. రమణ దేవి, స్వప్న, శ్రీహరిని సత్కరించారు. ఎస్సై శ్రీనివాస్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు లింగారెడ్డి, యేసు రత్నం, ఎంపీటీసీ శ్రీనివాస్ ఉన్నారు.

ఉత్తమ పంచాయతీగా ఎంపికైనందుకు..

దోమకొండ: దోమకొండ జిల్లా స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైనందుకు శనివారం సర్పంచ్ నల్లపు అంజలి, ఈవో సౌజన్యను పలువురు సన్మానించారు. జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, ఎంపీపీ కానుగంటి శారద, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంగ్ర మధుసూదన్‌రావ్ తదితరులు వారిని సన్మానించారు. ఉపసర్పంచ్ గజవాడ శ్రీకాంత్, పాలకవర్గ సభ్యులు ఉన్నారు.

న్యాయవాదులు, ఇంజినీర్లకు..

కామారెడ్డి టౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో ఇంజినీరింగ్, లాయర్స్ డే సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలో అడ్వకేట్‌లను, ఇంజినీర్లను సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రాజన్న, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్, కార్యదర్శి శ్యామ్‌గోపాల్‌రావు, న్యాయవాదులు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.